


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 26-10-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 42 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## కనీస వేతనాల అమలు ఏదీ?

- అసంఘటితరంగ కార్మికుల పొట్టగొడుతున్నారు
- కార్మిక సంక్షేమమా? సంక్షామమా?
- బిజెపి నేతల తీవ్ర ఆగ్రహం
- గోవర్థన్, విష్ణుకుమార్ రాజు వాగ్బాణాలు



విశాఖ సిటీ : రాష్ట్రంలో అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకపోవడంతో గత 11 సంవత్సరాలుగా వారంతా తీవ్ర నష్టానికి గురౌతున్నారని, తెలుగు దేశం ప్రభుత్వం పేద, కార్మిక, బడుగు వర్గాల సంక్షేమానికి తీవ్రంగా కృషిచేస్తున్నామని గప్పాలు కొట్టడమే తప్ప చేసేది శూన్యమే అని భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్రంగా ఆరోపించారు. బుధవారం నగరంలో స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర కనీస వేతనాల సలహా మండలి అధ్యక్షుడు ఎ.గోవర్ధన్, శాసనసభలో భారతీయ జనతా పార్టీ పక్ష నేత విష్ణుకుమార్ రాజు తెలుగుదేశం విధివిధానాలపై అమలుతీరుపట్ల విరుచుకుపడ్డారు. కనీస వేతనాల సలహా మండలిని నియమించకుండా ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అసంఘటిత రంగంలో పని చేస్తున్న సుమారు కోటిమంది కార్మికులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి కేంద్రం చేపడుతున్న విధానాలు అమలు పట్ల రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలకు పొంతన లేకుండా పోతోందని పార్టీ నాయకులు వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్ల గడుస్తున్నా ఇప్పటి వరకూ కనీస వేతనాల మండలిని తరువాయి 2లో

## 2019 ఎన్నికల్లో మహిళా శక్తే కీలకం

- ప్రభుత్వ పథకాలపై మహిళలకే అవగాహన కల్పించాలి
- సమన్వయంగా పని చేసి పార్టీ అభివృద్ధికి తోడ్పడాలి
- హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప
- నగర తెలుగు మహిళ విభాగం ప్రమాణ స్వీకారం



విశాఖ సిటీః స్వర్ణాంధ్ర సృష్టికర్త, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా పని చేస్తున్న మహిళలు 2019లో రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం తరువాయి 2లో

## రెండవ వన్డేలో టీమిండియా విజయం



పుణే : న్యూజిలాండ్ తో తొలి వన్డేలో ఎదురైన ఓటమికి టీమిండియా ప్రతీకారం తీర్చుకుంది. ఇక్కడ జరిగిన రెండో వన్డేలో 6 వికెట్ల తేడాతో కివీస్ పై విరాట్ సేన ఘన విజయం సాధించింది. కివీస్ నిర్దేశించిన 231 పరుగుల విజయ లక్ష్యాన్ని మరో 4 ఓవర్లు మిగిలుండగానే చేరుకుంది. అంతకుమందు టాస్ నెగ్గి బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత ఓవర్లాడి 9 వికెట్లు నష్టపోయి 330 పరుగులు చేసింది. ఓపెనర్ రోహిత్ శర్మ(7) సిరీస్ లో మరోసారి విఫలమైనా.. మరో ఓపెనర్ శిఖర్ ధావన్ (84 బంతుల్లో 68: 5 ఫోర్లు, 2 సిక్సర్లు), ఈ మ్యాచ్ లో బ్యాటింగ్ ప్రమోషన్ పొందిన దినేశ్ కార్తీక్ (64 నాటౌట్) లు హాఫ్ సెంచరీలతో రాణించారు. కెప్టెన్ కోహ్లీ(29 బంతుల్లో 29: 3 ఫోర్లు, 1 సిక్స్) ఔటయ్యాక క్రీజులోకొచ్చిన హార్థిక్ పాండ్యా (30) పరవాలేదనిపించాడు. ధోని (18)తో కలిసి దినేశ్ కార్తీక్ భారత్ ను తరువాయి 2లో

## గుజరాత్ ఎన్నికల షెడ్యూల్ విడుదల



దిల్లీ: గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. డిసెంబర్‌లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల ప్రధాన అధికారి అచల్ కుమార్ జోతి తెలిపారు. 182 అసెంబ్లీ స్థానాలకుగానూ రెండు విడతల్లో పోలింగ్ జరగనుంది. డిసెంబర్ 9న తొలిదశ, డిసెంబర్ 14న రెండో దశ ఎన్నికలు నిర్వహించనున్నారు. తొలి దశలో 19 జిల్లాల్లోని 89 తరువాయి 2లో

## టిప్పు సుల్తాన్‌పై రాష్ట్రపతి సంచలన ప్రసంగం




న్యూఢిల్లీ: మైసూర్ పాలకుడు టిప్పు సుల్తాన్ గొప్ప యుద్ధ వీరుడని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ వ్యాఖ్యానించారు. విధాన సౌధ 60వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం కర్నాటక అసెంబ్లీ, శాసనమండలి సంయుక్త సమావేశంలో ఆయన ప్రసంగించారు. బ్రిటిష్ పాలకులపై పోరాడుతూ టిప్పు సుల్తాన్ వీరమరణం పొందారు. యుద్ధంలో మైసూర్ రాకెట్లకు ఆయనే నాంది పలికారు.. అని కొనియాడారు. రాష్ట్రంలోని జీవన వైవిధ్యంపై తరువాయి 2లో

## ప్రధాని మోదీ సరికొత్త రికార్డు!



న్యూఢిల్లీ: సోషల్ మీడియా ప్రపంచంలో అత్యధిక ఫాలోవర్లున్న దేశాధినేతగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హవా కొనసాగుతూనే ఉంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆయన ఫాలోవర్ల సంఖ్య తాజాగా కోటిమందికి చేరింది. ఇప్పటివరకు ప్రధానమంత్రి 152 ఫొటోలు షేర్ చేసుకున్నారు. ఆయన ప్రయాణాలు, ఇతర నేతలతో సమావేశాలు సహా ఇటీవల జరిగిన పండుగలకు శుభాకాంక్షలు తెలుపుతూ పలు పోస్టులు ఇందులో ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో ట్విప్లొమసీ అనే సంస్థ ఇన్‌స్టాగ్రామ్‌లో అత్యధిక ఫాలోవర్లున్న నాయకుడిగా ప్రధాని మోదీని ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా సోషల్ మీడియాను ఉపయోగిస్తున్న ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలపై ట్విప్లొమసీ అధ్యయనం చేస్తుంటుంది. ప్రస్తుతం 78 లక్షల మంది ఫాలోవర్లు ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మోదీ తర్వాత రెండో స్థానంలో ఉన్నారు. ఆయన 2,472 ఫొటోలు తరువాయి 2లో

## జనసేన కార్యాలయ ప్రారంభం



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ప్రశాసన్‌నగర్‌లో ఆధునిక హంగులతో ఏర్పాటుచేసిన జనసేన పార్టీ పరిపాలనా కార్యాలయాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ బుధవారం ప్రారంభించారు. భరతమాత చిత్రపటానికి పూలమాల వేసి సర్వమత ప్రార్థనల నడుమ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. పార్టీ పరిపాలనా తరువాయి 2లో

## లండన్‌లో 'బాబు' బిజీబిజీ..



అమరావతి: లండన్‌లో పర్యటిస్తున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిజీ బిజీగా ఉన్నారు. రెండో రోజైన బుధవారం నార్మన్ ఫోస్టర్ రూపకర్తలతో తరువాయి 2లో




### టేకిట్ ఈజీ



నిజమే సుమా...
ఇన్నాళ్ళకి రాహుల్ కరెక్ట్‌గా అన్నాడు !!

## అవగాహనతో కేన్సర్‌ను జయిద్దాం

- నమ్మకంతో ముందడుగు వేద్దాం
- మన ఆరోగ్యం..మన చేతుల్లోనే
- ప్రతి ఒక్కరూ ఇంకొకరికి తోడుగా నిలవాలి
- సినీ నటి, రొమ్ము క్యాన్సర్ ప్రచారకర్త గౌతమి




విశాఖపట్నం: అవగాహనతో క్యాన్సర్‌ను జయిద్దామని ప్రముఖ చలనచిత్ర నటి, లైఫ్ అగైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, రొమ్ము క్యాన్సర్ ప్రచార కర్త గౌతమి పిలుపునిచ్చారు. లైఫ్ అగైన్ ఫౌండేషన్ సహకారంతో, లీడర్ పీపుల్ సర్వీస్ ఆధ్వర్యంలో అనకాపల్లిలోని వి.వి.రమణ రైతుభారతి హాలులో బుధవారం సాయంత్రం రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గౌతమి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ మన ఆరోగ్యం.. మన చేతుల్లోనే ఉందని అన్నారు. ఆరోగ్యంపై తరువాయి 2లో

మొదటి పేజీ తరువాయి

# 2019 ఎన్నికల్లో మహిళా శక్తే కీలకం

పార్టీకి కీలకంగా పని చేసి టీడీపీకి అధికారాన్ని కట్టబెట్టాల్సిన బాధ్యత ముఖ్యంగా మహిళలపైనే ఉందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, హెూంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప తెలుగు మహిళలను ఉద్దేశించి అన్నారు. బుధవారం నగరంలోని పార్టీ కార్యాలయంలో విశాఖ అర్బన్ జిల్లా నూతన మహిళా విభాగం ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిదిగా హాజరయ్యారు. అర్బన్ తెలుగు మహిళా అధ్యక్షురాలు అన్నంరెడ్డి వాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్ అండ్ బి శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు సమక్షంలో ముందుగా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మహిళా నూతన విభాగంచే ఎమ్మెల్యే వంగలపూడి అనిత ప్రమాణ స్వీకారం చేయించారు. అర్బన్ మహిళా అధ్యక్షురాలిగా అన్నంరెడ్డి వాణి, ప్రధాన కార్యదర్శిగా పిడుగు మంగలక్ష్మి, ఉపాధ్యక్షురాలిగా సర్వసిద్ధి అనంతలక్ష్మి, మంగాదేవి, నాగమణి, రమణి, ధవళ విజయకుమారి, స్వర్ణలత, వరలక్ష్మి, అరుణ కుమారితోపాటు మొత్తం మహిళా కార్యవర్గం మొత్తం సభ్యులచే ప్రమాణ స్వీకార పత్రాన్ని చదివించారు.

ఈ కార్యక్రమంలో హెూంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ విశాఖలో తెలుగు మహిళలు పార్టీ కోసం ఎల్లవేళలా కృషి చేస్తూ మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన పథకాలపై ఇంటింటికీ వెళ్లి మహిళలకు అవగాహన కలిగిస్తున్నారని అన్నారు. తెలుగు మహిళలను చైతన్యవంతులను చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఒక్క విద్యావంతలైన యువతీయువకులకు ఉపాధ కల్పించాలని సాఫ్ట్‌వేర్ కంపెనీల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న మన రాష్ట్ర తెలుగు యువనాయకుడు, మంత్రి నారా లోకేష్ అని అన్నారు. అదే విధంగా కొద్ది రోజుల్లో నిరుద్యోగ భృతికల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ ఎంవివిఎస్ మూర్తి మాట్లాడుతూ మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లే బాధ్యత టీడీపీ తీసుకుంటుందని మహిళలుపార్టీ అభివృద్ధికోసం,పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఢిల్లీ పాలకుల నిరంకుశత్వానికి బలౌతున్న తెలుగు మహిళల సంక్షేమం కోసమే ఆనాడు అన్న ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని ఆయన అన్నారు. సమాజంలో మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, రాజకీయాలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని ఆయన పేర్కొన్నారు. నేడు స్వర్ణాంధ్రసృష్టికర్త, మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆ సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరికీ అందించాలనే రేయింబవళ్లు కష్టపడుతున్నారని ఆయన అన్నారు. ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరూ వినియోగించుకునే విధంగా టీడీపీ కార్యకర్తలను ఇంటింటికీ పంపించి ఆ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. చంద్రన్న బీమా పించను పథకం, తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్, విదేశీ విద్యకు నిధులు తదితర 110 పథకాలను ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. నూతన మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికైన అన్నంరెడ్డి వాణి మాట్లాడుతూ పార్టీ కోసం నేను చేస్తున్న సేవలనను గుర్తించి తనకు 7వసారి మహిళా అధ్యక్షురాలిగా నియమించినందుకు పార్టీ అధినేతకు, రాష్ట్ర ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు తన కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధి కొరకు పాటుపడుతూ రానున్న ఎన్నికల్లో మహిళా సత్తాను చాటుతామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాస్, అర్బన్ అధ్యక్షుడు వాసుపల్లి గణేష్ కుమార్, రూరల్ అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు, ఎమ్మెల్యేలు గణబాబు, పల్లా శ్రీనివాస్, వంగలపూడి అనిత, పీలా గోవింద సత్యనారాయణ, కిడారి సర్వేశ్వరరావు, జెడ్పీ చైర్‌పర్సన్ లాలం భవాని భాస్కర్, మాజీ మంత్రులు మణికుమారి, కొత్తపల్లి సుబ్బారావు, డొక్కా మాణిక్య వర ప్రసాద్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీనివాస్ రావు, అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చోడే పట్టాభిరామ్, మాజీ ఎమ్మెల్యే ఎస్ఏ రెహమాన్, రాష్ట్ర కార్యదర్శి ఎండి నజీర్, విశాఖ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి సనపల పాండురంగారావు, తెలుగు యువత అధ్యక్షుడు లొడగల కృష్ణ తదితరులు పాల్గొని నూతన మహిళా కార్యవర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు.

## ఆకట్టుకున్న విద్యా వైజ్ఞానిక ప్రదర్శన



యానాం : వివిధ పాఠశాలల విద్యార్థులు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిట్స్ ఆకట్టు కున్నాయి. బుధవారం ఉదయం స్థానిక మహాత్మాగాంధీ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలల విద్యాశాఖ నిర్వహిం చిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు ముఖ్య అతిధిగా విచ్చేసి సరస్వతి మాతకు పూలమాలలువేసి జోతి ప్రజ్వలన చేసి ప్రదర్శనను ప్రారంభించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఏర్పాటుచేసిన ఎగ్జిబిట్స్‌ను ఆయన తిలకిం చారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో విద్యాశాఖ అధికారి కాలే శాయినాద్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి అమ్మాజి, వివిధ పాఠశాలలకు చెందిన హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కష్టాలు తీర్చాలని నిరసన

తాళ్ళరేవు : ఏళ్ళు గడిచిపోతున్నా తమ తాగు నీటి కష్టాలు మాత్రం తీరండంలేదని కొప్పకోరంగి దిండి గ్రామానికిచేందిన మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. దిండి గ్రామానికి జనవరి నుండి ఇప్పటివరకు తాగు నీటి సరఫరా సక్రమంగా జరగడంలేదని వాపోతున్నారు. గ్రామానికి చెందిన పలువురు మహిళలు ఖాళీ బిందెలతో నిరసనతెలిపారు. గ్రామంలో 25 కోళాయిలు ఉన్నా తాగు నీరు రాక నానావస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని లేనియెడలా తాహసీల్దారు కార్యాలయంఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

**తాగునీటి పైపులైను పనులకు శ్రీకారం**

మండలంలోని సీతారాంపురం, గుడ్డివానితూము కూడలిలో తాగు నీటి సౌకర్యంలేక 10 ఏళ్ళనుండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. ఈ ప్రాంత ప్రజలు సుదీర్ఘ ప్రాంతానికి వెళ్ళి మంచినీరు తెచ్చుకుంటున్నారు. ఎంపిపి టేకు మూడి అనంతలక్ష్మి సర్పంచి దడాల రాణి చొరవతీసుకొని 300 మీటర్ల పొడవు రూ. 5 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన పైపులైను పనులకు శ్రీకారం చుట్టారు.

# సెక్యూరిటీ కార్మికులను తొలగించడం అన్యాయం

### సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి కె లోకనాథం

అనంతగిరి : ప్రముఖ పర్యాటక కేంద్రమైన ఏపి టూరిజంలో పనిచేస్తున్న సెక్యూరిటీ కార్మికులకు ఎటువంటి షోకాజ్ నోటీసులు లేకుండా విధులు నుండి తొలగించడం అన్యాయమని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి. కె లోకనాథం అన్నారు బుధవారంనాడు గిరిజన సంఘం కార్యాలయం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ అనంతగిరి హరిత హిల్స్ రిసార్ట్స్, తైడ జంగిల్బెల్సులో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులను ఐదుగురుని విధుల నుండి తొలగిం చడం సరియైన పద్ధతి కాదని తొలగించిన కార్మికులను వెంటనే విధులలో చేర్పించు కోవాలని డిమాండ్ చేశారు మండలంలోని భారీ స్తాయిలో అవినీతి జరిగింది అని ఆయన ఆరోపించారు మరుగుదొడ్లు నిర్మాణం పేరుతో కాంట్రాక్టు ఖాతాలో మరుగుదొడ్లు నిర్మించకు ండానే ఎంపిడిఓ, ఈ సీ కుమ్మక్కై నిధులను ప్రక్క త్రోవ మల్లించారని ఆయన ఆరోపించారు విలేకరుల సమావేశంలో అరుకులోయ మాజీ జడ్పీటీసీ కీల్లో సురేంద్ర అనంతగిరి ఎమ్ పి టిసీ దీసరి గంగరాజు. మొసీయా. నాగులు కొండలరావు పాల్గొన్నారు

# జి.సి.సి. డిలర్లకు సమావేశం



అరకులోయ : రెండు మండలలో జిసిసి డిలర్లకు బుధవారం అరకులోయ మండల జిసిసిఎం సొసైటీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిసిసి మేనేజర్ వి. మురళీకృష్ణ మాట్లాడారు ప్రతిరోజు డిపోలు తెరిచి ప్రజలకు అందుబాటులోనే ఉండాలనీ కోరారు. అంతేకాకుండా వస్తున్న సీజనల్ గిరిజనుల సరుకులు తమ డిపో పరిధిలోనే కొనుగోలు చేయాలని ఆయన అన్నారు. రెండు మండలాల సెల్స్‌మెన్‌లు ప్రతినెల 29వ తేదీలోగా తమ లైబిలిటీలు పూర్తిచేయాలని కోరారు. ప్రతిఒక్కరూ కష్టపడిపనిచేసి సంస్థలకు మంచిపేరు తేవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రెండుమండలాల డీలర్లు, గొడౌన్ సూపర్‌వైజర్లు, ఎకౌంటెట్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

కాజులూరు : మండలం మొగలి పాలెంలోని దుర్గాదేవి ఆలయం వద్ద గల ట్రాన్స్ ఫార్మర్ అత్యంత ప్రమాదకరంగా ఉంది. గతంలో ఇదే ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్‌తో పశువులు మృతిచెందాయి. నిత్యం తిరిగే జనాలు ప్రక్కనే ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు ఉంటున్నాయి దీనిపై అధికార్లు స్పందించి వెంటనే ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చి ప్రమాదాలు నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

## సరగమ్స్ సిల్వర్ పేలస్ ప్రారంభం



కాకినాడ : కాకినాడ దేవాలయం వీధిలో సరగమ్స్ సిల్వర్ పేలస్‌ను నూతనంగా ప్రారంభించారు. ఈ సరగమ్స్ పేలస్‌ను స్థానిక కార్పొరేటర్ చంద్ర కళా దీప్తి ,ఆర్‌విజెఆర్ కుమార్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముందుగా కృష్ణ ప్రకాష్ జ్యోతి ప్రజ్వలన చేశారు. పేలస్ ప్రారంభోత్సవం సందర్భంగా గ్రంధి సుబ్బారావు క్యాష్ కౌంటర్‌ను ప్రారంభించారు. అనంతరం దుర్గా సోము ప్రసాద్ చారిటబుల్ ట్రస్ ఛైర్మన్ దుర్గా సోము ప్రసాద్ మొదటి కొనుగోలు చేశారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రిటైర్డ్ ఉద్యోగి కెబిఎస్ గుప్తా రెండవ కొనుగోలు చేశారు. నాణ్యమైన సరికొత్త వెండి వస్తువులకు సరగమ్స్ సిల్వర్ పేలస్ నిలయమని షోరూమ్ ప్రొప్రయిటర్ తెలిపారు.

**జొన్నాడ ఇసుక ర్యాంపు ప్రారంభానికి నీటి నిల్వ తగ్గాలి**

ఆలమూరు : మండల పరిధిలోని జొన్నాడ ఇసుక ర్యాంపును ప్రారంభించడానికి ఆ ప్రాంతంలో నీటి నిల్వ తగ్గాలని తహశీల్దార్ కె.పద్మావతి తెలిపారు. బుధవారం ఆమె స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ గ్రామంలో పలు ప్రభుత్వ భవన నిర్మాణాలకు ఇసుక లేక నిలిచిపోవడంతో పలువురు ఇసుక ర్యాంపు ప్రారంభానికై ఎదురు చూస్తున్నారని, దీనిపై ఇరిగేషన్, రెవిన్యూ అధికారుల బృందం జొన్నాడలో నీటి నిల్వను పరిశీలించి సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు పంపించినట్లు వారు ఆదేశాలు మేరకు ఇసుక ర్యాంపును ప్రారంభించనున్నట్లు ఆమె తెలిపారు.



బుధవారం ఉదయం చైల్డ్ రైట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు గంట్యాడ శంకరరావు ఆధ్వర్యంలో 2012 నుండి సిఆర్ఎఫ్ చేస్తున్న బాలల హక్కులు, బాల కార్మికులను నిర్మూలన, బాల్య వివాహాలపై అనేక కార్యక్రమాల చేసిన ఫొటోలతో కూడిన పోస్టర్‌ను గీతం కాలేజి అధినేత, తెలుగుదేశం పార్టీ ఎంఎల్‌సీ ఎంవివిఎస్ మూర్తి తన నివాసంలో ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో సిఆర్ఎఫ్ ప్రతినిధులు మధు, బంగారు రవిశంకర్, ఎస్. గోపి, సమీరా, ఈతలపాక పద్మ, సెక్రటరీ జి. శంతకుమారి పాల్గొన్నారు.

## స్టోర్ కీపర్‌గా బాలయోగికి పదోన్నతి

యానాం : స్థానిక పట్టణ యోజన కార్యాలయంలో వాచ్‌మేన్‌గా పనిచేస్తున్న మెల్లం చిన బాలయోగి స్టోర్‌కీపర్‌గా పధోన్నతి పొందారు. ఈ మేరకు పుదుచ్చేరి ప్రభుత్వం 36 మందికి పదోన్నతి కల్పిస్తు జారీచేసిన జివోలో పదోన్నతి దక్కింది. వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తు సుమారు 18 సంవత్సరాలు బాధ్యతలు నిర్విహిస్తున్న బాలయోగిని విద్యాశాఖలో స్టోర్ కీపర్‌గా నియమించారు. గురువారం విద్యాశాఖలో బాధ్యతలు స్వీకరించనున్నారు. పదోన్నతి రావడంతో పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు బాలయోగిని అభినందించారు.

## కనీస వేతనాల అమలు ఏదీ?

నియమించకపోవడం చాలా దారుణమని అన్నారు. శాసనసభ్యునిగా ఎన్నికైన డొక్కా మాణిక్య వరప్రసాద్ కనీస వేతనాల సలహా మండలి అధ్యక్ష పదవిని చేపట్టిన తరువాత మండలిలో కొత్త నియామకాలు చేపట్టకపోవడం అన్యాయమన్నారు. సుమారు 74 సంస్థలలో పని చేస్తున్న అసంఘటిత రంగ కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనాలు నిర్ణయించాల్సి ఉందని అందుకు భిన్నంగా వారికి గత 11 సంవత్సరాల కిందటి కాలంలో ఇస్తున్న జీతాలే నేటికీ అదే లెక్కలో అందుతున్నాయని దుమ్మెత్తి పోశారు. నేడు మార్కెట్‌లో వస్తువుల ధరలు మండిపోతుంటే జీతాలు తెచ్చుకుంటున్న ప్రభుత్వోద్యోగులే ఏం కొంటాం..? ఏం తింటాం.. అనే రీతిలో ఆలోచిస్తుంటే ఇక సామాన్య మానవుని పరిస్థితి వేరే చెప్పాలా? అసంఘటిత రంగ కార్మికుల బదుకు దుర్భరంగా గడపాల్సి వస్తోందని, ఒక పూట తినడానికి ఉంటే మరోపూట తినడానికి వెతుక్కోవలసి వస్తోందని విచారించారు. ఇటీవల ఢిల్లీలో కనీస వేతనాల అమలుః సూచనలు - సలహాలపై సదస్సు జరిగితే అక్కడికి అన్ని రాష్ట్రాల కార్మిక శాఖ మంత్రులు హాజరయి వారి వారి సలహాలు, సూచనలు తెలియజేశారు. కానీ మన రాష్ట్రం నుంచి ప్రతినిధులైనా హాజరు కాకపోవడం విచారకరమని అన్నారు. జీతాలు పెంచడం లేదు సరికదా కార్మికుల సంక్షేమం మాట అటుంచి వారి సంక్షామానికి కృషి చేస్తున్నట్లున్నదని విష్ణుకుమార్ రాజు విమర్శించారు. విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన తరువాతైనా చంద్రబాబు కనీస వేతనాల అమలుపై సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. కనీస వేతనాలు అమలు చేయడం వలన పిఎఫ్, వైద్య సదుపాయాల వంటి సౌకర్యాలు పొందగలుగుతున్నారని గోవర్ధన్ అన్నారు. ఈ సమావేశంలో బిజెపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## గుజరాత్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

నియోజకవర్గాలకు, రెండో దశలో 14 జిల్లాల్లోని 93 నియోజకవర్గాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. డిసెంబర్ 18న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. అదే రోజు ఫలితాలను కూడా ప్రకటిస్తారు.

***తొలి దశ ఎన్నికల ప్రక్రియ ఇలా..***

నవంబర్ 14- నామినేషన్ల స్వీకరణ ప్రారంభం
నవంబర్ 21- నామినేషన్ల దరఖాస్తుకు చివరి తేదీ
నవంబర్ 22- నామినేషన్ల పరిశీలన
నవంబర్ 24- నామినేషన్ల ఉపసంహరణకు తుదిగడువు
డిసెంబర్ 9- పోలింగ్ నిర్వహణ

***రెండో దశ ఎన్నికల ప్రక్రియ ఇలా..***

నవంబర్ 20- నామినేషన్ల స్వీకరణ ప్రారంభం
నవంబర్ 27- నామినేషన్ల దరఖాస్తుకు చివరి తేదీ
నవంబర్ 28- నామినేషన్ల పరిశీలన
నవంబర్ 30- నామినేషన్ల ఉపసంహరణకు తుదిగడువు
డిసెంబర్ 14- పోలింగ్ నిర్వహణ

2018 జనవరి 22కు గుజరాత్ అసెంబ్లీ కాలం ముగుస్తుంది. దీంతో డిసెంబర్‌లో ఎన్నికలు నిర్వహించనున్నారు. గుజరాత్‌లో మొత్తం ఓటర్ల సంఖ్య 4.33 కోట్లు. ఎన్నికల కోసం 50,128 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు సీఈసీ తెలిపారు. అన్ని కేంద్రాల్లోనూ వీవీప్యాట్‌ఈవీఎంలను ఏర్పాటు చేయనున్నారు. కొన్ని సరిహద్దు ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలతో నిఘా ఉంచనున్నారు. ఎన్నికల ప్రచారానికి అభ్యర్థుల ఖర్చు రూ.28లక్షలకు మించరాదని జోతి స్పష్టం చేశారు.

## టిప్పు సుల్తాన్‌పై రాష్ట్రపతి సంచలన ప్రసంగం

ఆయన మాట్లాడుతూ.. పురాతన జైనులకు, బౌద్ధ సంప్రదాయాలకు ఈ నేల ప్రసిద్ధి చెందింది. ఆదిశంకరాచార్యుడు ఇక్కడే శృంగేరి మఠాన్ని నెలకొల్పాడు. గుల్బర్గా ప్రాంతం సూఫీ సంస్కృతికి కేంద్రంగా విలసిల్లింది. కర్నాటకలోనే బసవాచార్య నేతృత్వంలో లింగాయత్ ఉద్యమం పురుడుపోసుకుంది.. అని ఆయన పేర్కొన్నారు.

ఘనమైన ఆధ్యాత్మిక చరిత్రతో పాటు శాస్త్ర, సాంకేతిక రంగాలకు, వ్యవసాయానికి కర్నాటక ప్రసిద్ధి చెందిందన్నారు. భారత సైన్యానికి సైతం కర్నాటక అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. మన సైన్యంలోని ఇద్దరు చీఫ్‌లు ఫీల్డ్ మార్షల్ కేఎమ్ కరియప్ప, జనరల్ కేఎస్ తిమ్మయ్య కర్నాటక బిడ్డలే..అని రాష్ట్రపతి కోవింద్ గుర్తుచేశారు. టిప్పు సుల్తాన్ నిరంకుశుడంటూ బీజేపీ నేతలు తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్న నేపథ్యంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తన ప్రసంగంలో స్పష్టమైన వైఖరిని వెల్లడించడం గమనార్హం.

### ప్రధాని మోదీ సరికొత్త రికార్డు!

షేర్ చేసుకున్నారు. కాగా 49 లక్షల మంది ఫాలోవర్లున్న పోప్ ఫ్రాన్సిస్ మూడో స్థానంలో ఉన్నారు. ఆయన 467 పోస్టులు పెట్టారు.

## జనసేన కార్యాలయ ప్రారంభం

సౌలభ్యం కోసం ఈ ప్రాంగణం పనిచేస్తుందని, అమరావతిలోనూ విశాలమైన స్థలంలో కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పవన్‌కు సన్నిహితుడె%న హాస్యనటుడు ఆలీ ఆయనకు తెలుగులో ఉన్న ఖురాన్‌ను బహూకరించారు. జనసేన ముఖ్య నేతలు, పవన్ అభిమానులు, సన్నిహితులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## రెండవ వన్డేలో టీమిండియా విజయం

విజయ తీరాలకు చేర్చాడు. కివీస్ బౌలర్లలో సౌధీ, మిల్నే, శాంట్నర్, డి గ్రాండ్ హోమ్మీ తలో వికెట్ తీశారు.

## అవగాహనతో కేన్సర్‌ను జయిద్దాం



మొదటినుంచి అవగాహన కలిగి వుంటే ఆహ్లాదకరమైన జీవితం సాధ్యమని అన్నారు. మంచి ఆరోగ్యం కోసం తప్పనిసరిగా వ్యాయామం చెయ్యాలని సూచిం చారు. ఒత్తిడిని విడనాడి, సంతోషంగా నవ్వాలని పేర్కొన్నారు. ఆహారపు అలవాట్లు కూడా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అన్నారు. ఉప్పు, షుగర్ వాడకాన్ని తగ్గించి, జంక్ ఫుడ్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. నమ్మకంతో ముందడుగు వేస్తే ఎటువంటి వ్యాధినైనా దూరం చేయవచ్చునని చెప్పారు. వైద్యాన్ని అందించే డాక్టర్‌పై వందశాతం నమ్మకాన్ని వుంచాలని గౌతమి అన్నారు. ట్రీట్‌మెంట్ చేయించే ముందు పూర్తిస్థాయిలో రీసెర్చ్ చెయ్యాలని సూచించారు. అల్లోపతి, హోమియోపతిల్లో క్యాన్సర్ వ్యాధికి మంచి మందులు వున్నాయని అన్నారు. ఏ వయసు వారికైనా, ఏ సమయంలోనైనా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని, ముందస్తుగా క్యాన్సర్‌ను గుర్తించడం వల్ల క్యాన్సర్‌ను పూర్తిగా నయంచేయవచ్చునని చెప్పారు. 34 సంవత్సరాల వయస్సులో తాను రొమ్ము క్యాన్సర్ బారిన పడ్డానని తెలిపారు. కృంగిపోకుండా క్యాన్సర్‌పై పోరాటం చేసానని, ఈ రోజు ఆరోగ్యంగా జీవిస్తున్నానని తెలిపారు. భయాన్ని వీడనాడి, బలమైన సంకల్పం, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే ఎటువంటి వ్యాధి అయినా దూరం అవుతుందని చెప్పారు. దానికి తానే ఉదాహరణ అని గౌతమి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఇంకొకరికి తోడుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యం పట్ల అలసత్వం వహించకుండా, ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. బావిభారత పౌరులు ముఖ్యంగా క్యాన్సర్ వ్యాధిపై ముందస్తు అవగాహన కలిగి వుండాలన్నారు. మంచి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన లీడర్స్ పీపుల్ సర్వీసెస్ వ్యవస్థాపక ఛైర్మన్ వి.వి.రమణమూర్తిని ఈ సందర్భంగా గౌతమి అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు అడిగిన ప్రశ్నలకు, సందేశాలకు గౌతమి సమాధానమిచ్చారు.

***మంచి ఆలోచనలతో..మంచి ఆరోగ్యం: డాక్టర్ హైమారెడ్డి***

మంచి ఆలోచనలతో మంచి ఆరోగ్యం సాధ్యమని యోగా నిపుణులు డాక్టర్ హైమారెడ్డి అన్నారు. మంచిని ఆలోచించే అందరి మనుషుల్లో భగవంతుడు ఉంటాడని తాను బలంగా నమ్ముతానని అన్నారు.పది సంవత్సరాల క్రితం తాను లండన్‌లో వున్నప్పుడు క్యాన్సర్ వ్యాధి బారిన పడ్డానని తెలిపారు. చివరి స్టేజిలో వున్నానని..ఎక్కువ రోజుల బ్రతకనని డాక్టర్లు తెలిపారని చెప్పారు. అలాంటి స్థితిలో తనకి ధైర్యం కలిగించి తాను జీవించటానికి గౌతమి స్ఫూర్తినిచ్చారని చెప్పారు. ప్రాణంకి..డబ్బుకి సంబంధం లేదని, ఎవరి ఆరోగ్యం..వారి చేతుల్లోనే ఉంటుందని తెలిపారు.

## ఘనంగా గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలు ప్రారంభం



సబ్బవరం: మండలంలోని అంతకాపల్లి గ్రామంలో కార్తీక మాసంలో నిర్వహిస్తున్న గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలు ప్రారంభ మైనాయి. చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రామాలయం ఆలయం కమిటీ వారు మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గౌరీ పరమేశ్వరుల నవరాత్రి మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు గ్రామ ఉప సర్పంచ్ మిడతాడ మహలక్ష్మినాయుడు ప్రారంభించి గ్రామ పురవీధుల్లో డప్పుల వైద్యం నడుమ చిడతలతో ఊరేగించి ఇంటింటి దగ్గర గౌరీ పరమేశ్వరులు దించి భక్తులు పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు, అరటిపళ్లు సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం రామాలయంలో గౌరీ పరమేశ్వరులు ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు భజనలు చేశారు. గ్రామ ఉప సర్పంచ్ మిడతాడ మహలక్ష్మి నాయుడు మాట్లాడుతూ అందరూ కలిసి పండుగలు, ఉత్సవాలు చేసుకోవడం ఎంతో సంతోషదాయకమన్నారు. కార్తీక మాసంలో అందరూ శివుని పూజించడం శుభకరమన్నారుఉ. కుల మత బేధాలు లేకుండా దేవుని వద్ద ఐక్యంగా వుండాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గొర్లి సన్యాసినాయుడు, గొర్లి ఎర్రినాయుడు, బోకం శ్రీనువాసరావు, గొర్లి రామనాయుడు, విశాఖ డైరీ పాలసెంటర్ అధ్యక్షుడు బోకం సూర్య నారాయణ, వెన్నెల స్వామి, చిరికినాయుడు, బర్లి అప్పారావు, గొర్లి లలియా కుమార్, గ్రామపెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాలువల ఆధునికీకరణకు చర్యలు

### మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి

యలమంచిలి రూరల్ : పట్టణంలోని మురుగు కాలువల ఆధునీకరణకు చర్యలు తీసుకోనున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి తెలిపారు. ఆమె ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కొత్తపేట కాలనీతో పాటు ఇతర ప్రాంతాల్లోని డ్రైనేజీలు, యానాద్రి కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. మున్సిపాలిటీలో త్వరలోనే కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. ముఖ్యంగా డ్రైనేజీల ఆధునీకరణ, రోడ్లను బాగు చేయనున్నట్లు చెప్పారు. అలాగే యానాద్రి కాలువను పరిశీలించి ఇంజనీరింగ్ డిఈఈ సురేష్‌కు పలు సూచనలు అందజేశారు. కాలువను ఆనుకొని ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. దీని వల్ల ముంపు సమస్య తలెత్తదని తెలిపారు. ఆమెతో పాటు వార్డు కోఆప్షన్ సభ్యుడు దత్తాత్రేయ, మున్సిపల్ ఇంజనీరింగ్ అధి కారులు పాల్గొన్నారు.

### గ్రంథాలయాలకు అవసరమైన వాటిని నిబంధనల ప్రకారం

# కొనుగోలు చేయాలి



విశాఖపట్నం : జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని గ్రంథాల యాలకు అవసరమైన పుస్తకాలను, పీరియాడికల్స్, కంప్యూటర్లను నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి జి సృజన అధికారులను ఆదేశించారు. మంగళవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లాస్థాయి కొనుగోళ్లు మరియు వెరిఫికేషన్ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించ బడింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు, పిల్లలు, మహిళలకు అవసరమైన పుస్తకాలకొరకు పబ్లిషర్స్ నుండి కొటేషన్లు స్వీకరించాలన్నారు. దీనికిగాను పత్రికా ప్రకటన జారీచేయాలని ఆదేశించారు. గ్రంథాలయాలకు అవసమైన ఫర్నీచరును జిజిఎస్ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ సేల్స్ మరియు డిస్పోజల్) రేట్ కాంట్రాక్టు ఆధారంగా గాని, ప్రభుత్వ ఇ-మార్కెట్ ఆధారంగా గాని కొనుగోలు చేయాలన్నారు. అదేవిధంగా యలమంచిలి, నర్సీపట్నం , గ్రంథాలయాలకు అవసమైన కంప్యూటర్స్, ప్రింటర్లు కూడా జిజిఎస్ రేట్ కాంట్రాక్టు లేదా ఇ- మార్కెట్ రేట్ ప్రకారం కొనొగోలుగా వించాలన్నారు.

ఈ సామవేశంలో డిఇఒ నాగమణి, పిఒ ఎస్-ఎస్ ఎ శివరాంప్రసాద్, ఐటిఐ వైస్ ప్రిన్సిపల్ నరసింహులు, జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ పి. ఉదయకుమార్ పాల్గొన్నారు.

### ఈ నెల 28న

## పెందుర్తిలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి సన్నాహాలు

**5 కోట్ల రూపాయులతో నిర్మించిన ఆసుపత్రిని ప్రారంభించనున్న ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాసరావు**



**పెందుర్తిలో నూతనంగా ప్రారంభం కానున్న 30 ఆసుపత్రిని పరిశీలిస్తున్నా జిల్లా వైద్యా మరియు ఆరోగ్య శాఖాధికారి రోనంకి రమేష్**

పెందుర్తి : పెందుర్తి ప్రాంతంలో 5 కోట్ల రూపాయులతో నూతనంగానిర్మించిన 30 పడకల ఆసుపత్రిని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాసరావు ప్రారంభించనున్నారు. ఈ మేరకు విశాఖపట్నం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి రోనంకి రమేష్ బుదవారం ఉదయం ఈ ఆసుపత్రిని తన సిబ్బందితో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెందుర్తి ప్రాంతంలో 30 పడకల ఆసుపత్రిని నిర్మించడం వలన ప్రజలందరికి మెరుగైన ఆరోగ్య సేవలు అందించడానికి అవకాశం ఉంటుం దన్నారు. ప్రతి ఒక్కరు ఈ వైద్య సేవలు పొందలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం పెందుర్తి ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి పణీంధ్ర పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ తప్పనిసరి

### ట్రాఫిక్ ఎస్ఐ డి.శ్రీనివాసరాజు



సబ్బవరం: ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ డి.శ్రీనువాసరాజు అన్నారు. మండలంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో వివేకానంద స్ఫూర్తి ఆధ్వర్యంలో హెల్మెట్ మరియు సీటు బెల్ట్ ధరించడం మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ డి.శ్రీనువాసరాజు పాల్గొని ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా యన్నారు. ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలు ప్లకార్డులను వివేకానంద స్ఫూర్తి సభ్యులు ప్రదర్శించారు. ట్రాఫిక్ నిబం ధనలు పాటించకపోతే అపరాధ రుసుం చెల్లిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద స్ఫూర్తి అధ్యక్షుడు శ్రీనువాసరావు, పోలీస్ సిబ్బంది రాము తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న కార్యకర్తలు



**కండువా వేసి పార్టీలోకి అహ్వానిస్తున్న సనపల చంద్రమౌళి**

మద్రిపాలెం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త సనపల చంద్రమౌళి అద్వర్యలో బుధవారం వివిద పార్టీకు చెందిన కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్ధం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త సనపల చంద్రమౌళి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువాలను కార్యకర్తలకు వేసి పార్టీలోనికి అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిద పార్టీల విదానాలకు నచ్చక తమ పార్టీలోకి చేరినట్లు తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్దికి శక్తి వంచన లేకుండా కృ‘షి చేస్తానని కార్యకర్తలు హమి ఇచ్చారు. ఉత్తర నియోజక వర్గం 35వ వార్డుకు చెందిన పార్టీ నాయకులు రాగాతి, రమణమ్మ, ఆర్.మణిక్యం, ఎ.లక్ష్మి, పి మంగ, జి.దేవి. జి రజిత, జి.నాగమణి, తదితరులు పార్టీ తీర్ధం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త పసుపులేటి ఉషాకిరణ్, 35వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్టుమూరి సత్తిష్, ప్రచార విభాగా అధికార ప్రతినిధి సీపాన రాము పాల్గొన్నారు.

## దివ్యదర్శిని యాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు



పరవాడ : దేవాదాయశాఖ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఉచిత దివ్వదర్మనం యాత్రను పరవాడ తహాశీల్దార్ కార్యాలయం వద్ద బుధ వారం పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్య నారాయణ మూర్తి జెండా ఊపి యాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలందరికి ఉచిత దివ్వ దర్మనం కల్పించాలని ఉద్దేశ్యం తో దేవా దాయశాఖ వారు ఈ కార్యాక్రమం చేపట్టిం దన్నారు. ఈ యాత్ర అన్నవరం, ద్యారక తిరు మల, శ్రీకాళహస్తీ, తిరుచాణురు, తిరుపతి, విజయవాడ, కామాక్షి టెంపుల్ తదితర ప్రాంతాలలో ఉచిత బోజునాలు,ఉచిత దర్శనాలు తో5 రోజుల పాటు సాగుతుంద న్నారు.

ఈ కార్యాక్రమంలో దేవా దాయశాఖ జిల్లా అసిస్టేంట్ కమీషనర్ యన్ .సుజాత, దవాదాయశాఖ జిల్లాఇన్స్పెక్టర్ వి.శ్రీను వాసరావు,పరవాడ ఎంపిపి మాసవరపు అప్పల నాయుడు, పరవాడ జెడ్పీటీసీ పైల జగన్నాధ రావు, పరవాడతహాశీల్దార్ మల్లేశ్వర రావు, డిటి శ్యామ్ ,ఆర్ ఐ పైడి రాజు,వి ఆర్ ఓ సన్యాసి రాజు, దేవాదాయశాఖ మరియు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు శర్మ సేవలు మరుజాలము



**శర్మకు సన్మానం చేస్తున్న దృశ్యం**

మాడుగుల : ఉపాధ్యాయుడు శర్మ సేవలు మరువలేనివని తోటి ఉపాద్యాయులు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గాదిరాయి ఉన్నత పాఠశాలో పనిచేసిన స్కూల్ కాంప్లేక్ చైర్మన్ ఎన్‌వివి శర్మ బదిలీపై వెళ్లిపోతుండటంతో ఆయనకు తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేసారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానోపాద్యాయులు శర్మ గాదిరాయి పాఠశాల అభివృద్దికి కృషి చేసారన్నారు.స్కూల్ కాంప్లేక్స్‌కు సంబందించి విద్యార్థులకు అర్ధమయ్యే రీతిలో పాఠ్యాంశాలను భోదించేవారని విద్యార్థులు పేర్కొన్నారు. ఉపాద్యాయులు చిరంజీవాచార్యులు, బంగారయ్యల ఆద్వర్యంలో జరిగిన ఈసన్మాన కార్యక్రమానికి ఎనిమిది పాఠశాలలకు చెందిన ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ విజయనగరం దిశగా మరో అడుగు


## జిల్లాలో ఒకేసారి 50వేల మరుగుదొడ్ల నిర్మాణానికి శ్రీకారం

**బూసాయవలసలో శంకుస్థాపన చేసిన మంత్రులు సుజయ్‌కృష్ణ రంగారావు, నక్కా ఆనంద్‌బాబు**



విజయనగరం(రామభద్రపురం) : స్వచ్ఛ విజయనగరం సాధనలో మరో ముందడుగు పడింది. ఆరు బయట మలవిసర్జన లేని జిల్లాగా రూపొం దించే లక్ష్యంలో భాగంగా ఉద్యమ రీతిలో మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రయత్నిస్తున్న జిల్లా యంత్రాంగం ఒకే విడతలో 50,000 వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించేం దుకు బుధవారం శ్రీకారం చుట్టింది. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఒకేసారి ఈ కార్య క్రమాన్ని చేపట్టడం ద్వారా ప్రజల్లో ఒక చైత న్యాన్ని, స్ఫూర్తిని కలిగించేం దుకు ప్రయత్నిస్తోంది. గత రెండేళ్లుగా జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి పెద్దఎత్తున చేస్తున్న కృషిని కొన సాగిస్తూ జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ నేతృత్వంలో మరుగుదొడ్లు గల కుటుంబాల సంఖ్యను 10 శాతం నుండి 40శాతంకు తీసుకు రాగలిగింది. జిల్లాను వచ్చే ఏడాది మార్చి నెలా ఖరుకు ఆరుబయట మలవిసర్జన లేని జిల్లాగా రూపొందించాల్సి వుంది. జిల్లాకు చెందిన గనుల శాఖ మంత్రి ఆర్.వి.సుజయ్‌కృష్ణ రంగారావు మాట్లాడుతూ ఐదు నెలల్లో 2.50 లక్షల మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలంటే ప్రజా ప్రతినిధులు, అధికారులు ఒక జట్టుగా ఏర్పడి సమిష్టిగా కృషిచేస్తేనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మూడేళ్ల క్రితం మరుగుదొడ్లు గల కుటుంబాల విషయంలో దేశంలో జిల్లా ఎంతో వెనుకబడి వుండేదని, అయితే గత మూడేళ్లుగా జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యల కారణంగా ఇందులో ఎంతో ప్రగతి సాధించామన్నారు. మరుగుదొడ్ల నిర్మాణానికి అయ్యే ఖర్చు అంతటినీ ప్రభుత్వమే భరిస్తున్నందున ప్రతి కుటుంబం బాధ్యతగా దీనిని నిర్మించడంతో పాటు వినియోగించా లన్నారు. జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ మాట్లాడుతూ 2.50 లక్షల మరుగుదొడ్ల నిర్మాణం అనే భారీ లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఉద్యమరీతిలో దీనిని చేపట్టాల్సి వుందన్నారు. మరుగుదొడ్ల మంజూరు పత్రాలు, నిర్మాణం ప్రారంభించేందుకు అవసరమైన అనుమతి పత్రాలు ఇప్పటికే లబ్దిదారులకు అందజేశామని, జిల్లాలో అందుబాటులో వున్న సి.ఎస్.ఆర్. నిధుల నుండి కొంత మేరకు సర్దు బాటు చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, ఎం.ఎల్.సి. ద్వారపురెడ్డి జగదీష్, జాయింట్ కలెక్టర్ శ్రీకేశ్ లత్కర్, టిడిపి జిల్లా అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు, టి.వెంకటేశ్వరరావు, డిఆర్‌డిఏ పి.డి. సునీల్ రాజ్‌కుమార్, మండల ప్రత్యేక అధికారి ఖుష్బూ కొఠారి పాల్గొన్నారు.

## ఈనెల 29న విద్యార్థులకు క్విజ్ పోటీలు




విశాఖపట్నం: కోడిగుడ్ల విశిష్టత, వినియోగం ద్వారా లభించే ప్రయోజనాలపై అవగాహన కల్పించే నిమిత్తం ఈనెల 29న విద్యార్థిని, విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలను నిర్వహిస్తున్నట్లు జాతీయ గుడ్ల సమన్వయ కమిటీ కో-ఆర్డినేటర్ భరణికాన రామారావు అన్నారు. బుధవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 29న బుల్లయ్య కాలేజీ ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుంచి ఈ క్విజ్ పోటీలు వుంటాయని చెప్పారు. 6వ తరగతి నుంచి 10 వతరగతి వరకు విద్యా ర్థులు ఈ పోటీలో పాల్గొనవచ్చునని తెలిపారు. నవంబరు 6న వుడా చిల్డ్రన్ ఏరీనాలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో విజేతలకు బహు మతులను ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో రామా రాజన్, పి.శేషగిరి, ప్రకాశ్‌రావు, శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



**బాలలపై రాష్ట్రంలో ఇటీవల జరుగుతున్న శారీరక, మానసిక దండనలు, ఆత్మహత్యలకు ప్రేరేపితమవుతున్న దాడులను రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఛైల్డ్‌రైట్స్ ప్రొటక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఆర్‌పిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బి.శకుంతల, పి.సత్యకుమార్, జె.వి.కుమార్, తిర్లంగి హరి, వి.హేమసుందర్, కె.ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.**

## చైతన్య మహిళా సంఘం ధర్నాపై పోలీసు దాడికి సిపిఎం ఖండన

విశాఖపట్నం : చైతన్య మహిళా సంఘం ఆ సంఘం నాయకులపై తప్పుడు ప్రచారాన్ని నిరశిస్తు బుధవారం గాంధీ విగ్రహం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాపై పోలీసులు దాడిచేసి చైతన్య మహిళా సంఘం కార్యకర్తలతోపాటు, ఐద్వా, పిఓడబ్ల్యుఓ, ఎ.పి మహిళా సమాఖ్య ఇతర అనేక ప్రజాసంఘాల నాయులను అరెస్టుచేసి 2,3,4 పోలీస్ స్టేషన్‌లో నిర్భంధించారు. ఈ అక్రమ నిర్భంధాన్ని సిపిఎం పార్టీ విశాఖ నగర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. తక్షణమే కేసులు లేకుండా బేషరత్తుగా విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది.

అరెస్టు చేసినటువంటి మహిళల్ని పోలీసులు తీవ్రంగా వేధించారు. పోలీస్ స్టేషన్‌లో నిలబెట్టి ఫొటోలు తీసారు. 28 రకాల ప్రశ్నాలతో మహిళల్ని భయందోళనకు గురిచేసారు. ఈ ప్రశ్నలు తీవ్రవాదులకి సంధించేవి. రాష్ట్ర ప్రభుత్వం మహిళల్ని తీవ్రవాదులుగా పోల్చి చూడటం చట్ట విరుద్ధం. ఈ చర్య పౌరహక్కులపై, ప్రజాస్వామ్య హక్కులపై దాడి.చైతన్య మహిళా సంఘం యొక్క ధర్నాన్ని భగ్నం చేయటానికి పోలీసులు కొంతమంది కిరాయి గిరిజనులను, తెలుగుదేశం నాయకులను రంగంలోకి దించి గాంధీ విగ్రాహం దగ్గర ఉదయం నుండే పోటీ కార్యక్రమాన్ని నిర్వహించింది. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి అప్రజా స్వామిక చర్యలకు పాల్పడటం దుర్మార్గం. చైతన్య మహిళా సంఘం నాయకుల యొక్క ఫొటోలతో బ్యానర్లు గిరిజనులతో పట్టించి ఘర్షణలకు కుట్రపన్నారు. గత రెండువారాల క్రితమే సంఘం నాయకులు వారిపై వేసిన తప్పుడు పోస్టర్లపై కలెక్టర్ గారికి పిర్యాదు చేసారు. ఇంత వరకు దానిమీద చర్య చేపట్టలేదు. నేటి పోలీసుల చర్యతో రాష్ట్ర ప్రభుత్వమే పోలీసులతో ఈ తప్పుడు పోస్టర్ల కార్యక్రమానికి పాల్పడినట్లు స్పష్టమౌతుంది. తెలుగుదేశం నాయకుల్ని రంగంలోకి దించి కొంతమంది అమాయక గిరిజనులతో ఈ అక్రమ చర్యలకు ప్రభుత్వం పాల్పడటం సిగ్గుచేటు. బిజెపి, తెలుగుదేశం ప్రభుత్వాలు ఆర్థిక, సామాజికరంగాల్లో తీవ్రంగా వైఫల్యం చెందాయి. ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమౌతున్నది. ఈ పరిస్థితుల్లో ప్రజల్ని తప్పుదారి పట్టించడానికి బిజెపి, తెలుగుదేశం ప్రభుత్వాలు ప్రజాస్వామ్య వాదులపైన, అభ్యుదయ వాదుల, వామపక్షాలపైన తీవ్ర దాడులకు పాల్పడు తున్నారు. ఈ చర్యలను ప్రజలందరూ వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేస్తున్నది.

# విజయభాను సంపాదకీయం

## కోర్టు తీర్పుల అనూహ్యం

సమాజంలో అంతర్భాగమైన కోర్టులు సామాజిక స్థితి గతులకు అతీతమైనవి కావని చరిత్ర చెబుతున్నది. రాజ్యాంగస్ఫూర్తితో రూపొందించుకున్న చట్టాల వెలుగులో కోర్టులు తీర్పులను వెలువరిస్తాయి. అయితే ఆ తీర్పులపై సామాజిక పరిస్థితుల ప్రభావం అనివార్యంగా ఉంటుందనటంలో సందేహం లేదు. ఒక్కో సందర్భంలో సామాజిక సమూహాల ఆకాంక్షలను ప్రతిఫలించేవిగా తీర్పులుండటం సహజమే. సినిమా హాళ్లలో జాతీయ గీతాలాపన సమయంలో దేశభక్తికి సూచికగా ప్రేక్షకులందరూ లేచి నిలబడాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తాజా తీర్పులో పేర్కొ నటం ఆహ్వానించదగినదే కాదు, ఆచరణాత్మకమైనది. ఈ సందర్భంగా కోర్టు వెలిబుచ్చిన అభిప్రాయాలు గమనార్హమైనవి. దేశభక్తి విషయంలో కోర్టులతో చెప్పించి కేంద్రం తాను అనుకున్న లక్ష్యాలను సాధించాలనుకోవటం తుపాకీని తమ భుజాలపై పెట్టి కాల్చడంగా అభివర్ణిస్తూ, అలాంటి చర్యను అనుమతించబోమని ప్రకటించింది. మోరల్ పోలీసింగ్ చేయబోమని తేల్చి చెప్పింది. అంతేకాదు ప్రజలను తమ భుజాలపై దేశభక్తిని మోయాలని ఆదేశించజాలమని కూడా తేటతెల్లం చేయటం కోర్టు భావనలో వచ్చిన మార్పును సూచిస్తున్నది. నిజానికి ప్రస్తుత తీర్పును ప్రకటించిన జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోనే గతంలో జాతీయ గీతాలాపన సమయంలో ప్రేక్షకులందరూ తప్పనిసరిగా లేచి నిలబడాలన్న తీర్పు వచ్చింది. ఈ తీర్పు గత ఏడాది డిసెంబర్ 1న వచ్చిన సందర్భంగానే దేశవ్యాప్తంగా తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. ఆచరణలో ఎదురయ్యే ఇబ్బందులతో పాటు, ఆధిపత్య భావజాల ప్రభావంతో వచ్చిన తీర్పుగా అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ కేంద్రంలో అధికారం చేపట్టిన తర్వాత దేశవ్యాప్తంగా వికృత పరిణామాలు ఏర్పడ్డాయి. హిందూ మెజారిటీవాదం పెట్రేగిపోయి అనేక రూపాల్లో ప్రజలను శాసించటం మొదలెట్టింది. ఈ నేపథ్యంలోంచే ప్రతి ఒక్కరూ తమ జాతీయతను, దేశభక్తిని నిరూపించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇలాంటి సామాజిక వాతావరణంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తాజా తీర్పు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. సుప్రీంకోర్టు గత ఏడాది ఇచ్చిన తీర్పును ప్రజల్లో జాతీయతను పాదుకొల్పేందుకు అవసరమైన చర్యగా అభివర్ణించింది. అన్ని పాఠశాలల్లో విధిగా జాతీయ గీతాలాపన చేయాలని ఆదేశించింది. ఈ క్రమంలోంచే సినిమాహాళ్లలోనూ జాతీయగీతం ఆలపించాలని, గీతం వచ్చేటప్పుడు సినిమా హాలులోని స్క్రీన్‌పై జాతీయ జెం డా చూపాలని తెలిపింది. కోర్టు ఉద్దేశాన్ని తప్పుపట్టాల్సిందేమీ లేకున్నా ఆచరణలో ఎదురయ్యే ఇబ్బందుల గురించే నాడు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చ సాగింది. అందరూ ఊహించినట్లుగానే దేశవ్యాప్తంగా అనేక ఘటనలు జరిగాయి. చెన్నై అశోక్‌నగర్‌లోని కాశీ థియేటర్‌లో జాతీయ గీతం వచ్చేటప్పుడు ఇద్దరు యువతులు, ఆరుగురు యువకు లు లేచి నిల్చోలేదని పెద్ద గొడవ జరిగింది. నిలబడని వారిపై జాతీయగీతాన్ని అగౌరపర్చారని కేసు నమోదైంది. అలాగే కేరళలో అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్ సందర్భంగా 48 గంటల్లోనే 20 కేసులు నమోదయ్యాయి. ఉత్తరప్రదేశ్‌లోనైతే జాతీయ గీతం ఆలపించటం లేదని మదర్సాలపై జాతీయ భద్రతా చట్టం ప్రయోగించాలన్న వాదన బయలు దేరింది. ఇలాంటి ఆచరణాత్మక ఇబ్బందులతోపా టు దేశంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితులు సుప్రీంకోర్టు తాజా తీర్పునకు హేతువులుగా భావించాల్సి ఉన్నది. మోదీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశంలో మునుపెన్నడూ లేని విధంగా సామాజికంగా అనేక విపరిణామాలు చోటుచేసుకున్నాయి. అసహన రాజకీయాలు పెట్రేగిపోయాయి. తినే తిండి, కట్టే బట్ట, జీవితాచరణపై అనేక రూపాల్లో నియంత్రణ కొనసాగుతున్నది. గోరక్షకుల పేర కొందరి ఆగడాల కు అంతులేకుండా పోతున్నది. గోమాంసాన్ని ఇంట్లో దాచుకున్నాడన్న నెపంతో అఖ్లాక్ హత్యా ఉదంతం చోటు చేసుకున్నది. లవ్ జిహాద్‌లు, ఘర్‌వాపసీ పేరిట ఏకశిలా సదృశ జాతి సంస్కృతిని నెలకొల్పే దిశగా దుశ్చర్యలు సాగుతున్నాయి. గోరక్షణ పేరుతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవటం సహించబోమని ప్రధాని మోదీ స్వయంగా ప్రకటించాల్సి వచ్చిందంటే దేశంలో పరిస్థితులను అర్థం చేసుకోవాల్సిందే. సమాజంలో అంతర్భాగమైన కోర్టులు సామాజిక స్థితి గతులకు అతీతమైనవి కావని చరిత్ర చెబుతున్నది. రాజ్యాంగ స్ఫూర్తితో రూపొందించుకున్న చట్టాల వెలుగులో కోర్టులు తీర్పులను వెలువరిస్తాయి. అయితే ఆ తీర్పులపై సామాజిక పరిస్థితుల ప్రభావం అనివార్యంగా ఉంటుందనటంలో సందేహం లేదు.

## మినీ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన



ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సన్యాసిపాత్రుడు

నర్సీపట్నం : మున్సిపాలిటీలోని 6వ వార్డులో మినీ వాటర్ ట్యాంకు నిర్మాణానికి నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు(జమీలు) బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.6.50లక్షలతో ఈ ట్యాంకు నిర్మాణం చేపడతామన్నారు.

మున్సిపాలిటీలో నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే సుజల స్రవంతి ద్వారా స్వచ్ఛమైన నీటిని అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు చెరుకూరి సత్యనారాయణ, ఆడారి రమణమ్మ, రుత్తల గోవిందు, టీడీపీ నాయకులు రుత్తల చినరమణ, మళ్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వస్తువులు మరియు సేవల పన్ను (జిఎస్‌టి)పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం



విజయనగరం: ప్రతీ ఒక్క వినియోగదారుడు వస్తువులు మరియు సేవల పన్ను (జి.ఎస్.టి) పై అవగాహన కలిగివుండాలని విజయనగరం జిల్లా ఎస్పీ జి.పాలరాజు అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జి.ఎస్.టిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన బ్రోచర్లు, పోస్టర్లను జిల్లా ఎస్పీ బుధవారంనాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ వస్తువులు మరియు సేవలపై పన్నులను పరోక్షంగా విధిస్తుందని, ఈ పరోక్ష పన్నులను హైతుబద్ధీకిరంచి సులభ పన్ను విధానాన్ని జి.ఎస్.టి. చట్టం రూపంలో కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం జరిగిందన్నారు. ఈ పరోక్ష పన్నుల స్థానంలో ఒకే పన్నుగా నేడు జి.ఎస్.టి.ని ప్రభుత్వం విధిస్తుందన్నారు. ఈ జి.ఎస్.టి సక్రమంగా అమలు అయితే అవినీతి తగ్గుదల, నల్లధనం నిర్మూలన వంటి దీర్ఘకాల ఫలితాలుకు పునాది పడుతుందన్నారు. ఈ జి.ఎస్.టి విధానం వలన దేశ వ్యాప్తంగా వస్తు సేవల ఉత్పత్తి సరఫరా వ్యయాలలో ఏకరూపకత ఏర్పడుతుందన్నారు. అంత రాష్ట్ర చెక్‌పోస్టుల రద్దు వలన సరకు రవాణా సమయం ఆదా కాబడి, రవాణా వ్యయం తగ్గుతుందన్నారు. చిన్న వ్యాపారులకు రూ.20 లక్షలు వార్షిక టర్నోవరు వరకు మినహాయింపు కలుగుతుందన్నారు. జి.ఎస్.టిలో నాలుగంచెల పన్ను వ్యవస్థ 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం అమలులో ఉందని, ఏయే వస్తువులకు ఎలాంటి పన్ను అమలులో ఉందన్న విషయాన్ని ప్రతీ వినియోగదారుడు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజలు కొనుగోలు చేసే వస్తువులపై గల గరిష్ట చిల్లర ధర కంటే అదనంగా ఏ వ్యాపారస్తుడు వసూలు చేయకూడదని, ఎంఆర్‌పి కంటే ఒక్క పైసా కూడా అదనంగా చెల్లించవద్దని ప్రజలకు జిల్లా ఎస్పీ సూచించారు. ఏ వ్యాపార సంస్థ అయినా ఎంఆర్‌పి కంటే అదనంగా వసూలు చేసినట్లుయితే యాంటీ ప్రాఫిటరింగు స్క్రీనింగు కమిటీకి సరైన ఆధారాలతో ది చైర్మన్, స్క్రీనింగు కమిటీ, యాంటీ ప్రాఫిటరింగు, ,చీఫ్ కమీషనరు (సి.టి.) 5-59, ఆర్.కె.స్ప్రింగు వ్యాలీ అపార్టుమెంటు, బ్లాక్-బి, ఇడుపుగల్లు గ్రామం, కంకిపాడు మండలం, విజయవాడ-521151, కృష్ణా జిల్లాకు ఫర్యాదు చేయవచ్చునన్నారు. ఇటువంటి ఫిర్యాదులను పరిశీలించిన అనంతరం 'స్టాండింగు కమిటీ' నిర్ణయం మేరకు వ్యాపారి లేదా సరఫరాదారులపై అపరాద రుసుము విధింపు, రిజిస్ట్రేషను రద్దు వంటి చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలకు జి.ఎస్.టి.పై అవగాహన కల్పించేందుకు కంజ్యూమర్ ఫోరం, తూనికలు కొలతలశాఖ ఆద్వర్యంలో అవగాహన సదస్సులను త్వరలో నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సేవా కేంద్రం ఇన్‌చార్జ్ చదలవాడ ప్రసాద్, జిల్లా అడిటర్ ఆసోసియేషన్ ఆధ్యక్షులు ఎ.భానోజీరావు, కార్యదర్శి వి.వి.కె.ఎన్.ఎస్.శర్మ, స్పెషల్‌బ్రాంచ్ సిఐ వై.వి.శేషు పాల్గొన్నారు.

## మరుగుదొడ్లను త్వరితగతిన నిర్మించాలి

### ఎంపీడీఓ ఇమ్మానుయేలు

కొయ్యూరు : వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచ ఏయాలని ఎంపిడిఒ ఇమ్మానుయేలు సూచించారు. వెలుగు కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులు, కాంట్రాక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశిత గడువులోగా మరుగుదొడ్లను నిర్మించుకోవాలని కోరారు. మండలంలోని అన్ని పంచాయతీలు ఓడిఎఫ్‌గా తీర్చిదిద్దేందుకు కాంట్రాక్టర్లు సహకరించాలన్నారు. ఆదాయం కోసం ఆలోచించకుండా ప్రభుత్వ ఆశయం నెరవేర్చేందుకు కృషి చేయాలన్నారు. అలాగే ఈ విషయంలో అధికారులు కూడా చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.

నిర్మాణాలు పూర్తి చేస్తే మూడు రోజుల వ్యవధిలోనే బిల్లులు చెల్లించేలా బాధ్యత వహిస్తానని ఎంపిడిఒ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ విశ్వతేజ, ఈవోపిఆర్‌డి వరలక్ష్మి, ఉపాధి హామీ పథకం ఏపిఒ కొండబాబు ఉన్నారు.

## టీడీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి



ఇంటింటికి టీడీపీలో ఎంపీపీ తదితరులు

### ఎంపీపీ రమణమ్మ

నర్సీపట్నం : టీడీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని ఎంపిపి సుకల రమణమ్మ అన్నారు. బుధవారం వేములపూడి గ్రామంలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. మండలంలో అన్ని పంచాయతీలను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు లాలం శ్రీరంగస్వామి, తెలుగు యువత ఉపాధ్యక్షులు ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు(బుజ్జి), టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలి

### విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కిల్లంపల్లి ఆచారి, ప్రధాన కార్యదర్శి మాగ్రోజు శ్రీనివాస్



విజయనగరం: 500 కోట్ల రూపాయల నిధులతో కూడిన విశ్వబ్రాహ్మణ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కిల్లంపల్లి ఆచారి, ప్రధాన కార్యదర్శి మాగ్రోజు శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. బుధవారం తమ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు ఇటీవల నెల్లూరులో రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పలు అంశాలు చర్చించడం జరిగిందన్నారు. రాజధాని అమరావతిలో వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ నిర్మాణంనకు, విశ్వబ్రాహ్మణ సామాజిక భవన ఏర్పాట్లుకై 5 ఎకరాల స్థలం ప్రభుత్వ నిధులతో వాటి నిర్మాణం చేసే విధంగా తీర్మానించడం జరిగిందన్నారు. 50 సం॥లు నిండిన విశ్వబ్రాహ్మణా చేతి వృత్తి కళాకారునికి కనీసం నెలకు 3 వేల రూపాయలు ఫించను ఇవ్వాలన్నారు. జీవో నెంబర్ 27ను వెంటనే రద్దు చేయాలన్నారు.

